# ఆంధ్రప్రదేశ్ రాజకీయ వ్యవస్థ
## తెలంగాణా రాజకీయాలు




దాగ్మార్ బెర్న్‌స్టార్ఫ్
హ్యూగ్ గ్రే

# ఆంధ్రప్రదేశ్ రాజకీయ వ్యవస్థ
# తెలంగాణా రాజకీయాలు

దాగ్మార్ బెర్న్‌స్టార్ఫ్
హ్యూగ్ గ్రే

హైదరాబాద్ బుక్ ట్రస్ట్

ప్రొ. బి. జనార్దన్‌రావు మెమోరియల్ ఫౌండేషన్

వెల : రూ. 80/-

తొలి ముద్రణ : మే, 2005

ఆంగ్లమూలం : The Kingmakers : Politicians and Politics in Andhra Pradesh, Har-Anand, New Delhi, 1998

ప్రతులకు,వివరాలకు : హైదరాబాద్ బుక్ ట్రస్ట్, ప్లాట్ నెం.85, బాలాజీనగర్, గుడిమల్కాపూర్, మెహిదీపట్నం, హైదరాబాద్-28 ఫోన్ : 23521849

ప్రొ. బి. జనార్ధన్‌రావు మెమోరియల్ ఫౌండేషన్, 2-5-230, నక్కలగుట్ట, హన్మకొండ, వరంగల్. ఫోన్ : 98499 43763

ముద్రణ : అనుపమ ప్రింటర్స్, 126, శాంతినగర్, హైదరాబాద్ - 28 ఫోన్ : 23391364

# విషయసూచిక


| | | | |
|---|---|---|---|
| | ముందుమాట | | iv-v |
| | తెలుగు ముద్రణకు ముందుమాట | | vi-vii |
| I | ఆంధ్రప్రదేశ్ రాజనిర్మాతలు | - దాగ్మార్ బెర్న్ స్టార్ఫ్ | 1-10 |
| II | 1956 - 1973 ల మధ్య ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ నాయకత్వం | - దాగ్మార్ బెర్న్ స్టార్ఫ్ | 11-36 |
| III | ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకత్వ పునర్నిర్మాణానికి ప్రయత్నం | - దాగ్మార్ బెర్న్ స్టార్ఫ్ | 37-62 |
| IV | తెలంగాణ భూస్వామ్య వర్గం | - హ్యూగ్ గ్రే | 63-85 |
| V | 1967 సార్వత్రిక ఎన్నికలు - ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైదరాబాద్ ప్రాంత అభ్యర్థులు | - దాగ్మార్ బెర్న్ స్టార్ఫ్ | 86-106 |
| VI | ప్రత్యేక తెలంగాణా రాష్ట్రానికై డిమాండు | - హ్యూగ్ గ్రే | 107-121 |
| VII | ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర డిమాండు వైఫల్యం | - హ్యూగ్ గ్రే | 122-137 |
| VIII | ప్రాంతం, జాతి; తెలంగాణా ఉద్యమ ద్వంద అస్థిత్వం | - దాగ్మార్ బెర్న్ స్టార్ఫ్ | 138-150 |
| IX | ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కమ్యూనిస్టుల కంచుకోటలో 1962 సాధారణ ఎన్నికలు | - హ్యూగ్ గ్రే | 151-172 |
| X | ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కరీంనగర్ జిల్లాలో 1962 సార్వత్రిక ఎన్నికలు | - హ్యూగ్ గ్రే | 173-186 |
| XI | భారతదేశంలో ఏడవ సార్వత్రిక ఎన్నికలు- క్షమించే ఓటర్లు | - దాగ్మార్ బెర్న్ స్టార్ఫ్ | 187-212 |
| XII | ప్రాంతం రాజకీయ చైతన్యం | - దాగ్మార్ బెర్న్ స్టార్ఫ్ | 213-221 |

# ముందుమాట

ఏ సమూహమైనా రాజకీయంగా సంఘటితమయ్యే క్రమంలో తన చరిత్రను తాను వెతుక్కుంటుంది. ఎందుకంటే చరిత్ర మనిషి అస్థిత్వానికి అర్థాన్ని కల్పిస్తుంది. గుర్తింపును ఇస్తుంది. తద్వారా ముందుకు సాగటానికి దారిచూపుతుంది. ఈ పుస్తకం తెలంగాణ తన చరిత్రను తాను వెతుక్కునే క్రమంలో ఊపిరి పోసుకున్నది.

ఇందులోని వ్యాసాలను స్వర్గీయ జనార్ధనరావు ఎంపిక చేశారు. వాటిని తెలుగులో తేవడానికి చొరవ తీసుకున్నారు. ఈ పుస్తకంలోని పన్నెండు వ్యాసాలలో ఏడు వ్యాసాలను ఆయనే అనువదించారు. మిగతా వ్యాసాలను కాకతీయ యూనివర్శిటీకి చెందిన ఆయన సహచరులు కె. సీతారామారావు, ఇ. రేవతి, ఎం.యాదగిరాచారి గార్లు అనువాదం చేశారు.

1970 దశకంలో చెలరేగిన విద్యార్థి ఉద్యమాల ప్రభావంతో జనార్ధనరావు ఆధిపత్య శక్తులకు వ్యతిరేకంగా తలెత్తిన నిరసననే తన అధ్యయనాంశంగా ఎంచుకున్నారు. అందుకే తెలంగాణ ఉద్యమం ఆయన పరిశోధనకు వస్తువైంది. తెలంగాణ ఉద్యమం 1989లో తిరిగి తలెత్తి 1996 కల్లా ఉధృతమైంది. అప్పటికే జనార్ధనరావు తాను జన్మించిన గ్రామాల్లోని ఆదివాసుల తుడుందెబ్బను విన్నారు. నలుగురికి వినిపించారు.

ఆదివాసి ప్రాంతాల్లోకి వలస వచ్చిన గిరిజనేతరులు ఆదివాసుల వనరులను కొల్లగొట్టిన వైనాన్ని చూసిన జనార్ధనరావు తెలంగాణ ఉద్యమ ప్రజాస్వామిక ఆకాంక్షను అర్థం చేసుకోగలిగారు. తెలంగాణా రాష్ట్ర ఉద్యమాన్ని వనరులపై అధికారాన్ని సాధించటానికి, అస్థిత్వాన్ని కాపాడుకోవడానికీ సాగుతున్న ఉద్యమంగా చూపారు. ఆ ఉద్యమ సామాజిక–ఆర్థిక మూలాలను పరిశోధించే క్రమంలోనే ఈ వ్యాసాలను గుర్తించారు. ప్రాముఖ్యత, సమకాలీనత రీత్యా ట్రస్టు ఈ వ్యాసాలను పుస్తక రూపంలో తీసుకొని రావడానికి కృషి చేసింది.

తెలంగాణపై వచ్చిన ఈ వ్యాసాలు పరిశోధకులందరికీ తెలిసినవే. కానీ తెలంగాణ అంటే అందరికి గుర్తుకు వచ్చేది రెండు ప్రధాన ఘటనలు, అవి సాయుధ పోరాటం, తెలంగాణ రాష్ట్ర ఉద్యమం. ఈ రెండింటిని తెలంగాణ చారిత్రక క్రమం నుండి వేరు చేసి విడివిడిగా అధ్యయనం చేశారు. పరిశోధకుల దృష్టి వీటి మీద ఉండడం వలన ఈ వ్యాసాలను పెద్దగా పట్టించుకోలేదు. సాయుధ పోరాటంపై జరిగిన అధ్యయనాలు రైతాంగ పోరాటం తలెత్తడానికి గల కారణాలను ఆ పోరాట రాజకీయాలను తెలియజేస్తున్నాయి. అయితే రైతాంగ ఉద్యమ ప్రభావాన్ని వివరించిన పుస్తకాలు అసలు లేవనే చెప్పవచ్చు.

1968లో వచ్చిన ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి పరిశోధకులు ప్రాధాన్యతనిచ్చారు. రాజకీయాలను ముఠాల మధ్య తగాదాగా చూసే సంప్రదాయమొకటున్నది. వీరి దృష్టిలో ముఠాల మధ్య అధికారం కొరకు సాగే పోటీయే రాజకీయాలు. ముఠాలు తలెత్తడానికి దారితీసిన సామాజిక ఆర్థిక పరిస్థితులను ఈ సిద్ధాంతకర్తలు పట్టించుకోరు. ముఠాలు ఏ లక్ష్యం కొరకు అధికారాన్ని కోరుతున్నదీ చూడరు. ఒక లక్ష్యం లేకుండానే ముఠాలు అధికారం కొరకు పోటీపడుతుంటాయన్నమాట. తెలంగాణ రాష్ట్ర ఉద్యమాన్ని వీళ్ళు ఈ కోణం నుండే చూశారు. మంత్రి పదవిని కోల్పోయిన మర్రి చెన్నారెడ్డి ప్రజల్లో ఉన్న అసంతృప్తిని వాడుకొనేందుకు తెలంగాణ ఉద్యమాన్ని రెచ్చగొట్టారు. ఇదీ తెలంగాణ రాష్ట్ర ఉద్యమంపై వచ్చిన వ్యాసాల సారాంశం!

తెలంగాణపై వచ్చిన వ్యాసాలు పై రెండింటిలో ఏదో ఒక అంశాన్ని ఎంచుకున్నాయి. ఈ పుస్తకంలో ఉన్న వ్యాసాలు విలక్షణమైనవి. ప్రధానంగా వీటి అధ్యయన వస్తువు వేరు. తెలంగాణ చరిత్రకు సంబంధించిన ఈ రెండు కీలకమైన ఘటనలకు ఇది పరిమితం కాలేదు. ఈ రెండు ఘటనలకు మధ్య నెలకొన్న రాజకీయ పరిస్థితిని వివరిస్తున్నాయి. సాయుధ పోరాటం వలన సమాజంలో వచ్చిన మార్పులను మాత్రమే కాక రాజకీయ నాయకత్వ స్వభావం, నాయకుల వ్యవహార శైలి పైన సామాజిక వ్యవస్థల ప్రభావాన్ని కూడా ఈ వ్యాసాలలో చూడవచ్చు.

రచయితల దృష్టిలో తెలంగాణ రాజకీయాలకు రెండు పార్శ్వాలున్నాయి. ఆంతరంగికంగా విభిన్న సమూహాల మధ్య ఘర్షణలు ఒక అంశం. ప్రజాస్వామిక వ్యక్తీకరణ పొందడానికి ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడాలన్న తపనతో కొనసాగిన ఉద్యమం తెలంగాణ రాజకీయాలకున్న మరొక ముఖ్యమైన అంశం. పుస్తకంలో రెండు అంశాలపై వ్యాసాలున్నాయి.

ఒక్క తెలంగాణాలోనే కాదు దేశమంతటా ప్రాంతీయ రాజకీయాలపై ఆసక్తి పెరిగింది. ఎందుకంటె అణగారిన వర్గాలు (ఎస్.సి., ఎస్.టి., బి.సి.లు), వెనకబడిన ప్రాంతాల వారూ ఆధిపత్య శక్తుల గుప్పిట్లో నుండి బయటపడి రాజకీయంగా సంఘటితమవుతున్నారు. అయితే వీరంతా ప్రాంతీయస్థాయిలో పార్టీలుగా రూపొందారు. రాష్ట్రీయ జనతాదళ్, బహుజన సమాజ్‌పార్టీ, సమాజ్‌వాదీ పార్టీ, జార్ఖండ్ ముక్తి మోర్చా వంటి పార్టీలను ఈ సందర్భంలో ప్రస్తావించక తప్పదు. ఈ పరిణామాలను అర్థం చేసుకునే క్రమంలో ఆయా ప్రాంతాల రాజకీయాల అధ్యయనం పట్ల ఆసక్తి పెరిగింది. ప్రాంతీయ రాజకీయాలను తెలుసుకోకుండా భారతదేశ రాజకీయాలను అర్థం చేసుకోవటం సాధ్యం కాదు.

ఈ పుస్తకంలోని వ్యాసాలు తెలంగాణ పైన వచ్చినవే కావచ్చు. కానీ భారత రాజకీయాలలో అనేక చిక్కు ప్రశ్నలకు సమాధానాలు వెతుక్కుంటున్న వారికి ఈ వ్యాసాలు తోడ్పడతాయి.

ఫిబ్రవరి, 2005 **ప్రొ. బి. జనార్దన్‌రావు మెమోరియల్ ఫౌండేషన్**

# తెలుగు ముద్రణకు ముందుమాట

"ఆంధ్రప్రదేశ్ రాజకీయ వ్యవస్థ – తెలంగాణా రాజకీయాలు" తెలుగు ముద్రణను తెస్తున్న సందర్భం నాకు సంతోషాన్ని కలిగిస్తున్నది. ఆంగ్లంలో "కింగ్‌మేకర్స్ – పొలిటీషియన్స్ అండ్ పాలిటిక్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్ పేరుతో వచ్చిన హర్ ఆనంద్ వారి ఈ ప్రచురణను తెలుగులో తీసుకురవాలని మొదటగా స్వర్గీయ ప్రొ॥ బి. జనార్ధనరావు ఆలోచించారు. చాలా మటుకు వ్యాసాలను ఆయనే అనువాదం చేశారు. ఆయన ఆకస్మిక దుఃఖపూరితమైన మరణం వలన ఈ పనికి ఆటంకం ఏర్పడింది. అయితే జనార్దన్‌రావు భార్య డా॥రేవతి, మిత్రులు ప్రొ॥ సీతారామారావు, డా॥ కోదండరాం, మామిడి భరత్ భూషణ్‌ల సహాయంతో తిరిగి దీనిని చేపట్టి విజయవంతంగా పూర్తి చేసినందుకు అభినందిస్తున్నాను. ఎంతో కష్టానికోర్చి, వ్యాసాలను తెలుగులోకి అనువదించిన మిత్రులు ప్రొ॥బి.జనార్దన్‌రావు, ప్రొ॥కె.సీతారామారావు, డా॥యాదగిరాచార్యులు, డా॥రేవతిలకు మా ధన్యవాదాలు.

"కింగ్‌మేకర్స్" పుస్తకంలోనున్న వ్యాసాలు 1960 మొదలు 1990 దాకా పరిశోధనా పత్రికలలో అచ్చుయినటువంటివి. ఆసియన్ సర్వే, జర్నల్ ఆఫ్ కామన్‌వెల్త్ పొలిటికల్ స్టడీస్ పరిశోధనా పత్రికలకు, కేంబ్రిడ్జ్ యూనివర్శిటి ప్రెస్, కర్జన్ ప్రెస్, ఫ్రాన్జ్ స్టీనర్ వెర్లాగ్, వేలరి పాండే గార్లకు తమ పత్రికలలో అచ్చయిన వ్యాసాల పునర్ముద్రణకై అనుమతి ఇచ్చినందుకు కృతజ్ఞత తెలియచేస్తున్నాం. ఒక ఆంగ్ల పరిశోధకుడు, ఒక జర్మన్ పరిశోధకురాలు కలిసి ఒకే రంగంలో ఎందుకు కృషి చేశారు? దాగ్మార్ బెర్న్‌స్టార్ఫ్ పనిచేసిన ఫ్రీబర్గ్‌లోని "ఆర్నాల్డ్ బెర్గ్‌స్ట్రాసర్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ కల్చరల్ రీసర్చ్", హ్యూగ్ గ్రే పనిచేసిన లండన్‌లోని "ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కామన్‌వెల్త్ స్టడీస్" పరిశోధక సంస్థలు మా ఇద్దరి సమిష్టి కృషికి దోహదపడ్డాయి. ఈ సంస్థల సభ్యులు తరచుగా సమిష్టిగా సెమినార్‌లను జరిపారు. ఎన్నో పుస్తకాలను ప్రచురించారు. ఈ క్రమంలో భాగంగానే "భారతదేశంలో 1967లో జరిగిన ఎన్నికల"పై అధ్యయనం చేశాం. అప్పటికే హ్యూగ్ గ్రే 1962 సాధారణ ఎన్నికలను అధ్యయనం చేశారు. కాబట్టి అప్పటికి ఇంకా రానున్న 1967 ఎన్నికల అధ్యయనం ఒక చాలెంజ్‌గానే చేపట్టాం. ఇందుకొరకు నలుగురు పరిశోధకులం, దాగ్మార్ బెర్న్‌స్టార్ఫ్, హ్యూగ్ గ్రే, ఎక్కెహార్డ్ కుల్కె, రఫి ఎ.ఖాన్ ఒక జట్టుగా ఏర్పడ్డాం. అయితే హ్యూగ్ గ్రే బ్రిటిష్ పార్లమెంట్ సభ్యుడయినందువలన క్షేత్ర అధ్యయనంలో పాల్గొనలేకపోయారు. ఆయన హైదరాబాద్‌లో తన స్నేహితులందరినీ మాకు పరిచయం చేసి ఎంతో సహకరించారు. ముఖ్యంగా ఆలం ఖుంద్‌మిరి, జగన్ మాధవరావు మా అధ్యయనానికి గొప్పగా తోడ్పడ్డారు. మేము హైదరాబాద్ లోని

అనేక పట్టణ ప్రాంత నియోజకవర్గాలలో, ఇంకా నల్లగొండ జిల్లాలోని గ్రామీణ నియోజక వర్గాలలో జరిగిన ఎన్నికల ప్రచారాన్ని తులనాత్మకంగా విశ్లేషణ చేశాం. అధ్యాయాలు III, VII మా అధ్యయన ఆధారంగా వ్రాసినవి కాగా, V, VI అధ్యాయాలు 1962 సాధారణ ఎన్నికలపై హ్యూగ్ గ్రే చేసిన అధ్యయనం ఆధారంగా వ్రాసినటువంటివి.

ఈ మొదటి అధ్యయనం తర్వాత దాగ్మార్ బెర్న్‌స్టార్ఫ్ హైదరాబాద్ పట్ల, హైదరాబాదీయుల పట్ల అమితంగా ఆసక్తి పెంచుకోడం వలన తన తదుపరి పరిశోధనకై, ప్రాంతీయత, ప్రాంతీయ గుర్తింపు, కులీనవర్గాలకు సంబంధించిన అంశాలనే ఎంచుకున్నారు.

1960లు, 1970లలో హైదరాబాద్‌లో గాని, తెలంగాణా జిల్లాలలో గాని క్షేత్ర అధ్యయనం సులభంగానే జరిగింది. ఆ కాలంలో జీవనశైలి ఇంకా పెద్దగా కష్టంగా మారలేదు. 'సమయ ఆటంకం' లేకపోవడం వలన పరిశోధకులం రాజకీయ నాయకులను, ఇంకా ఇతర సంఘాల నాయకులను ఎప్పుడు పడితే అప్పుడు కలవగలగడం సాధ్యమయింది. అంతేకాక కొన్నిసార్లు ముందే నిర్ణయించిన అపాయిట్మెంట్ లాంటివి ఏమీ లేకుండానే కలిసే మాకు వారు ఎంతో ఉత్సాహంతో, ఓపికగా, ఆదరణగా "తెలంగాణా సమభావన సంస్కృతి"కి అద్దం పట్టే విధంగా ఆతిధ్యం అందజేసారు.

మా క్షేత్ర అధ్యయనంలో అనేకమంది మిత్రులు, సహోధ్యాయులు, రాజకీయ నాయకులు సహాయపడ్డారు. ముఖ్యంగా మిత్రులు బి.పి.ఆర్.విఠల్, ఎం.ఆర్. మరియు శకుంతల ఠాగూర్, మృణాళిని చటోపాధ్యాయ, బల్వంత్ రెడ్డి, అహ్మద్ యార్ జంగ్, స్వర్గీయ జి.రాంరెడ్డి, హస్సన్ అస్కారి, ఆర్.జయరాం, బి.జనార్దన్‌రావు, స్వర్గీయ ఆలం ఖుంద్‌మిరి, మెహిది ఆర్స్‌లాన్, సంజయ్‌బారు. రాజకీయ నాయకులలో సహాయపడినవారు స్వర్గీయ పి.వి.నరసింహారావు, స్వర్గీయ యం.చెన్నారెడ్డి, జి.వెంకటస్వామి, ఎం.ఎం.హాషిమ్, స్వర్గీయ టి.అంజయ్య, మోహిత్‌సేన్, స్వర్గీయ జె.చొక్కారావు, యస్.జైపాల్‌రెడ్డి, ఎం.టి.ఖాన్, ఎ.మదన్ మోహన్, గోస్వామి, గీతారెడ్డి, వి.రామారావు, ఎం.రవిందర్ రెడ్డి, ఎం.శశిధర్ రెడ్డి, స్వర్గీయ జగన్ మాధవరావు. వీరందరికి మా ప్రత్యేక కృతజ్ఞతలు.

ఇప్పుడు "తెలంగాణ రాష్ట్ర సమస్య" మరొకసారి రాజకీయ చిత్రపటం పైకి వచ్చింది. కాబట్టి మా పరిశోధన నుండి వెలువడిన అంశాలను ఎక్కువమంది పాఠకులు చదివి చర్చిస్తే ఉపయోగకరంగా వుంటుందేమో.

న్యూ ఢిల్లీ
ఫిబ్రవరి 2005

**– దాగ్మార్ బెర్న్‌స్టార్ఫ్**

# ఆంధ్రప్రదేశ్ రాజనిర్మాతలు

- దాగ్మార్ బెర్న్‌స్టార్ఫ్

ఆధునిక కాలంలో వోటర్లే రాజనిర్మాతలు. నేతలను రాజకీయాధికారంలో నిలబెట్టేవారు, పడగొట్టేవారు వోటర్లే. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఓటర్లు బహు చతురులు. రాజకీయాలలో అబ్బురాలను సృష్టించగలిగే నేర్పరులు, కొత్తవారిని స్వాగతిస్తూనే బ్యాలెట్ ద్వారా బుద్ధి చెప్పగలిగే సత్తా వున్నవారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బలమైన ఉద్యమాలను చవి చూసింది. కమ్యూనిస్టుల నైజాం భూస్వామ్య వ్యతిరేక తెలంగాణా ఉద్యమంతో మొదలుకొని, ఆ తర్వాత 1950 తొలి సంవత్సరాలలోని ఆంధ్రరాష్ట్రోద్యమం, 1969 లోని తెలంగాణా రాష్ట్రోద్యమం, జై ఆంధ్ర వంటి ఉద్యమాలకు భూమిక అయ్యింది. ఆంధ్రప్రదేశ్ వోటర్లు ఎప్పుడూ కొత్త పార్టీలను స్వాగతిస్తూనే వున్నారు. 1960లో స్వతంత్ర పార్టీ కావచ్చు, 1998లో 5 పార్లమెంటరీ సీట్లతో గెలిపించిన భారతీయ జనతా పార్టీ కావచ్చు, 1982లో కొత్తగా ఏర్పడిన తెలుగుదేశం పార్టీ కావచ్చు. ఇవాళ చూసినట్టయితే రాష్ట్రంలో కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీల ద్వారా దాదాపుగా రెండు పార్టీల పద్ధతి ఏర్పడినట్లుగా స్పష్టమవుతున్నది.

ఈ గ్రంథంలోని వ్యాసాలు 30 సంవత్సరాలుగా వ్రాసినటువంటివి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వోటర్లే కాకుండా రాష్ట్రంలోని రాజకీయ నాయకులు భారతదేశ స్థాయిలోనూ ప్రధాన మంత్రుల ఎంపికలో ముఖ్యమైనపాత్రలే పోషించిన రాజనిర్మాతలుగా చెప్పుకోవచ్చు. ఈ వ్యాసాలలో చర్చించిన ముఖ్య నాయకులలో భారతదేశ అధ్యక్షులు నీలం సంజీవరెడ్డి, 1991లో ప్రధానమంత్రిగా వున్న పి.వి.నరసింహారావులు వున్నారు. ఈ గ్రంథంలోని వ్యాసాలు నాలుగు ముఖ్యాంశాలను తడుముతాయి. ఒకటి ఎన్నికలు, రెండు ప్రాంతీయ ఉద్యమాలు, మూడు క్రొత్త శిష్టవర్గాల ఏర్పాటు. చివరగా అస్థిత్వ ఉద్యమాలు.

1953లో ఏర్పడిన ఆంధ్రరాష్ట్రం, 1956లో ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఏలుబడిలోనే వున్నాయి. అయితే 1982లో ఏర్పడిన తెలుగుదేశం పార్టీ కాంగ్రెస్‌కు పోటీని ఏర్పర్చింది. సినీనటుడు, నిర్మాత ఎన్.టి.రామారావు 1982లో ఏర్పర్చిన తెలుగుదేశం పార్టీ 1983లో తొమ్మిది నెలల అనంతరం రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో 294 సీట్లలో 199 సీట్లను గెలుచుకొంది. కాంగ్రెస్ పార్టీ 1988లో తెలుగుదేశం పార్టీని ఓడించింది. అయితే తెలుగుదేశం పార్టీ 1994లో తిరిగి కాంగ్రెస్‌పై భారీ విజయం సాధించింది.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1289**

* * *